


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
ఆదివారం 22 ఫిబ్రవరి 2026 పేజీలు 8




# సాహో.. సేంద్రియ సాగు..

గేమ్ ఛేంజర్‌గా ప్రకృతి వ్యవసాయం

విజయవంతంగా ఎన్‌టీఆర్ ఆర్గానిక్ రైతోత్సవం

జిల్లాలో తొలి విడతగా లక్ష ఎకరాల్లో సాగు దిశగా అడుగులు

రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2

## నాడు - నేడుపై

# దద్దరిల్లిన కౌన్సిల్

- వైసీపీ, టీడీపీ కార్పొరేటర్ల అరుపులు కేకలు
- ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు..
- సభను ఐదు నిమిషాలు వాయిదా వేసిన మేయర్ భాగ్యలక్ష్మి



విజయవాడ కార్పొరేషన్ మేజర్ న్యూస్ : నాడు - నేడు అభివృద్ధిపై టీడీపీ, వైసీపీ కార్పొరేటర్ల మధ్య వాడివేడి చర్చ జరిగింది. మీరా మేమా అంటూ పోటాపోటీ నినాదాలు చేసుకున్నారు. ఒకానొకదశలో ఒకొరినొకరుపై తీవ్ర ఆరోపణలు ప్రత్యారోపణలతో కౌన్సిల్

2 లో



## వైసీపీ నేతలకు సిగ్గుంటే

# అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి

- పేర్ని నానిని బందరులో పిచ్చి కుక్కలు కూడా పట్టించుకోవు
- లోకేశ్, చంద్రబాబు గురించి అడ్డగోలుగా వాగితే ఉపేక్షించేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్

7

## గొల్లపూడి పంట కాలువలో....

# కలుషిత రసాయనాలు



మృత్యువాత పడ్డ చేపలు, కప్పలు, పాములు

నీటి నమూనాలను సేకరించిన కాలుష్య నియంత్రణ మండలి శాఖ అధికారులు

తేలుతున్న చేపలను తినకూడదని హెచ్చరించిన అధికారులు

(విజయవాడ రూరల్ మేజర్ న్యూస్)



వివరాలు 7లో...

# సాహో.. సేంద్రియ సాగు..



ఎ.కొండూరు, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రకృతి సాగును మహోద్యమంగా ముందుకు తీసుకెళ్లే క్రమంలో సరికొత్త మైలురాయి. రైతులను, వినియోగదారులను, మార్కెటింగ్ విభాగాలు, ప్రకృతి వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలను ఒకేవేదికపైకి తీసుకొస్తూ ఎ.కొండూరు మండలం, కృష్ణారావుపాలెంలో శనివారం నిర్వహించిన ఎన్‌టీఆర్ ఆర్గానిక్ రైతోత్సవం విజయవంతమైంది. ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ, సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ, శ్రేయాస్ ఫార్మర్స్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా విస్తృత ప్రజా జాగృతి ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. ప్రకృతి సాగు ఉద్యమంలో ప్రతిఒక్కరం భాగస్వాములవుతామని ప్రతిజ్ఞ చేశారు. రైతు సాధికార సంస్థ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు, బయో ఇన్‌పుట్స్, పీఆర్ఐటీహెచ్‌యూ (రీజెన్ అగ్రి కార్బన్ ప్రాజెక్టు), బయో ఎరువులు, పురుగుమందులు, బయో రిసోర్స్ సెంటర్ – మార్కెటింగ్ (బీఆర్‌సీ–మార్కెటింగ్), కార్బన్ క్రెడిట్స్ అండ్ ట్రేసబులిటీ తదితర స్టాళ్లను ఏర్పాటు చేశారు. దేశవాళీ వంగడాలు, జీవామృతం, గో ఆధారిత ఉత్పత్తులు, ఆధునిక యంత్రపరికరాలు, వ్యవసాయ డ్రోన్ల తదితరాలను ప్రదర్శించారు. రేపటి తరానికి సారవంతమైన నేల, ఆరోగ్యకర జీవితాన్ని అందించాలనే లక్ష్యంతో ముందుకు కదులుదామంటూ ప్రోత్సహించిన కళాజాత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రకృతి సేద్య విధానాలను అనుసరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఏడు మంది రైతులను కార్యక్రమంలో సత్కరించారు. రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ డైరెక్టర్ వై.సతీష్, క్రాప్ ప్రొడక్షన్ స్పెషలిస్టు డా. పీవీన్ శివప్రసాద్, హ్యూమన్ ఫస్ట్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ అండ్ సీఈవో సన్నీ వైష్, ప్రబల్ తోమర్ (కిసాన్ లెడ్జర్), రఘురాం (భూమి ఆర్గానిక్), ఆషా కిరణ్ (అమరావతి విలేజ్ ఆర్గానిక్), శశి కుమార్ (అక్షయ్ కల్ప ప్రైవేట్ లిమిటెడ్) తదితరులు ప్రకృతి వ్యవసాయ రంగ విజ్ఞానాన్ని అందించారు.

**లక్ష ఎకరాల లక్ష్యం కార్యాచరణ ప్రారంభం:** రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్ మాట్లాడుతూ సేంద్రియ సాగువల్ల భూమికి, రైతులకు, సమాజానికి బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని, గిరిజన రైతులు ఎక్కువగా ఉండే ఎ.కొండూరు నుంచి సరికొత్త రూపంలో ప్రకృతి వ్యవసాయం మహోద్యమంగా ముందుకెళ్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటగా ఏర్పడిన ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీకి ఛైర్మన్‌గా సేవలందించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పెరిగిన సాగు ఖర్చులు, ఆదాయాల్లో అస్థిరతలు, ప్రజారోగ్యానికి కొత్త సవాళ్లు.. వీటన్నింటికీ పరి ష్కారం ప్రకృతి సాగు అని పేర్కొన్నారు. నేడు ప్రపంచ మార్కె ట్‌లో సేంద్రియ ఉత్పత్తులకు బాగా డిమాండ్ ఉందని.. సర ఫరా తక్కువగా ఉందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా రైతులను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

**దార్శనికతకు అనుగుణంగా ట్రేసబులిటీ:** విత్తు ఎంపిక నుంచి పంట కోత, నిల్వ, రవాణా, విక్రయం వరకు ప్రతి దశలో సమాచారాన్ని డిజిటల్ ప్లాట్‌ఫా రమ్‌లో నమోదు చేయడం.. ఈ ట్రేసబులిటీ విధానం ద్వారా వినియోగ దారులు కొనుగోలు చేసే ఉత్పత్తి ఎక్కడ పండింది, ఏ సర్వే నంబరులో సాగు చేశారు.. ఏ విధమైన సేంద్రియ ఎరువులు ఉపయోగించారు.. ఇలా సమస్త సమాచారాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకునే ట్రేసబులిటీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. దీంతో మార్కెట్లో నమ్మకం పెరిగి, రైతులకు మెరుగైన ధరలు, వినియోగదారుని ఆరోగ్యానికి భరోసా కల్పించే వ్యవసాయ ఉత్పత్తులు లభించే అవకాశాలు ఉంటాయన్నారు.

**ప్రతి రైతూ ఒక బ్రాండ్ అంబాసిడర్, ప్రతి గ్రామం ఒక క్లస్టర్**

జిల్లాలో, రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి రైతూ ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా, ప్రతి గ్రామాన్ని ఒక క్లస్టర్‌గా తీర్చిదిద్దనున్నట్లు వివరించారు. మన భూమిని మనం కాపాడుకోవాలి.. మన రైతును మనం గౌరవించుకోవాలి.. మేలైన ఆహారంతో సమాజ ఆరోగ్యానికి భరోసా కల్పించాలి.. ఈ లక్ష్యాలతోనే గౌరవ ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులతో ముందుకెళ్తున్నట్లు దేవదత్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఆర్గానిక్ సాగుకు సరికొత్త ఉత్సాహం వచ్చిందని పేర్కొన్నారు.

**లక్ష ఎకరాలు లక్ష్యంగా అడుగులు:** ప్రస్తుతం జిల్లాలో 42 వేల మంది రైతులు, దాదాపు 50 వేల ఎకరాల్లో ప్రకృతిసాగు జరుగుతోందని.. తొలి విడతలో లక్ష ఎకరాల్లో సాగు లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. పామాయిల్‌లో అంతర పంటలు, ఉద్యాన పంటలు, కూరగాయలు, మిరప వంటి వాటిని పండిస్తున్నట్లు వెల్లడించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడంపైనా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల వారీగా రైతుల గుర్తింపు, క్లస్టర్ల ఏర్పాటు, శిక్షణ కార్యక్రమాలు, సాంకేతిక మద్దతు, మార్కెట్ లింకేజీలను సమగ్రంగా అమలు చేయనున్నామనారు. ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ స్ఫూర్తి రైతులను తయారు చేసి, వారి ద్వారా ఇతర రైతులకు మార్గనిర్దేశం చేయనున్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించడం ద్వారా నేల సారాన్ని పునరుద్ధరించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. దీని వల్ల భూమి దీర్ఘకాలిక ఉత్పాదకత పెరగడంతో పాటు, రైతుల ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయి. వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులోకి రావడం ద్వారా సమాజ ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఉద్యమంలో యూనియన్ కీలక భాగస్వామ్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. విత్తు నుంచి విక్రయం వరకు ప్రతిదశలోనూ సహాయసహకారాలు అందిస్తామని.. గో ఆధారిత ఉత్పత్తులను కొనుగోలు చేసి, రైతులకు సుస్థిర ఆదాయం అందేలా చూస్తామని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని పండగలా మార్చేందుకు శాయశక్తులా కృషిచేస్తామన్నారు. ప్రపంచ దేశాలు మనవైపు చూసేలా, రాష్ట్రాన్ని సేంద్రియ సాగులో కొత్త దిశగా నడిపించేందుకు కృషిచేస్తామని తెలిపారు.

**కార్బన్ క్రెడిట్లు అదనపు ఆదాయం:** సేంద్రియ వ్యవసాయ పద్ధతులు గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలను తగ్గించడంలో సహకరిస్తాయి. దీనివల్ల రైతులు కార్బన్ క్రెడిట్ల రూపంలో అంతర్జాతీయ మార్కెట్ ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలు ఉంటాయని అధికారులు వివరించారు. ఇది సంప్రదాయ పంటల ఆదాయానికి తోడుగా సరికొత్త ఆదాయ వనరుగా మారనుంది. కార్బన్ క్రెడిట్ ప్రాజెక్టులో చేరడం ద్వారా పంటల ద్వారా, కార్బన్ క్రెడిట్ ద్వారా ఆదాయాన్ని పొందొచ్చు. నేల కార్బన్‌ను నిల్వ చేసినప్పుడు కార్బన్ క్రెడిట్లు ఉత్పత్తి అవుతాయి. కంపెనీలు ఈ క్రెడిట్లను కొనుగోలు చేస్తాయి. ఆ చెల్లింపు రైతులకు కార్బన్ ఆదాయంగా లభిస్తుందని నిపుణులు వివరించారు.

**మార్కెటింగ్ విలువ ఆధారిత ఉత్పత్తులు..** సేంద్రియ పంటలకు ప్రత్యేక మార్కెట్లు, బ్రాండింగ్, ప్యాకేజింగ్, ఆన్‌లైన్ విక్రయ వ్యవస్థల అభివృద్ధిపైనా సదస్సులో మేధోమథన చర్చలు జరిగాయి. స్థానికంగా ఉత్పత్తి చేసిన సేంద్రియ ధాన్యాలు, కూరగాయలు, పప్పులు, నూనెలు, విలువ ఆధారిత ఉత్పత్తులను రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో మార్కెట్ చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రైతుల ఆర్థిక స్థిరత్వం, పర్యావరణ పరిరక్షణ, వినియోగదారుల ఆరోగ్యం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ఎన్‌టీఆర్ జిల్లా సేంద్రియ సాగు విస్తరణలో ఆదర్శంగా నిలవాలని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, నాగసింధు స్పిన్నింగ్ అండ్ జిన్నింగ్ మిల్లు యజమాని శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ప్రకృతి వ్యవసాయ అధికారి, డీపీఎం వై.శంకర్ నాయక్, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, పశుసంవర్ధక అధికారి డా. హనుమంతరావు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## నాడు - నేడు పై దద్దరిల్లిన కౌన్సిల్

(మొదటిపేజీ తరువాయి)

దద్దరిల్లింది. దీంతో మేయర్ రాయన భాగ్యలక్ష్మి కౌన్సిల్ ను ఐదు నిముషాలు వాయిదా వేశారు. రెండేళ్లుగా స్కూల్స్‌లో ఏం చేశారని టీడీపీ సభ్యులను వైసీపీ సభ్యులు ప్రశ్నించారు. నాడు – నేడు పేరుతో వైసీపీ ప్రభుత్వం లో నిధులు గోల్ మాల్ జరిగాయని టీడీపీ సభ్యులు విమర్శలు చేశారు. వైసీపీ హయాంలో జరిగిన భారీ అవినీతి పై విచారణ జరుగుతుందన్న టీడీపీ సభ్యులు చెప్పడంపై ఒక్కసారిగా వైసీపీ శ్రేణులు మాటల దాడికి దిగారు. వైసీపీ అభివృద్ధిని.. టీడీపీ తమ అభివృద్ధిగా చెప్పుకుంటుందంటూ వైసీపీ సభ్యులు విమర్శలు గుప్పించారు. వైసీపీ రంగులు చెరిపి.. పసుపు రంగు వేసుకుంటున్నారని, వైసీపీ చేసిన అభివృద్ధికి పేరు మార్చడమే టీడీపీ చేసిన అభివృద్ధని ఎద్దేవా చేశారు. నాడు– నేడు ద్వారా మేము అభివృద్ధిని వివరిస్తామన్న వైసీపీ సభ్యులు..రెండేళ్లలో టీడీపీ చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు.

### ప్రజా సమస్యలను పరిష్కరించడం లో పాలకపక్షం, అధికారులు విఫలం

**టీడీపీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి**



నగరంలో త్రాగునీటి సమస్యతో పాటు దోమల సమస్యను నివారించడంలో అధికారులు, నగరపాలక సంస్థ పాలక పక్షం శ్రద్ధ చూడటం లేదని తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కౌన్సిల్ సమావేశాలలో నగర ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను కౌన్సిల్ దృష్టిగా తీసుకెళ్లడం జరిగిందని బాల పేర్కొన్నారు. నగరంలోని వివిధ డివిజన్లలో కార్పొరేషన్ సరఫరా చేసే పైపులైన్లు త్రాగునీటిలో నీరు కలుషితం కలవడం వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలతో తీవ్ర పనులు గురవుతున్నారని చెప్పారు. కాలువలో చెత్తాచెదారం పెరిగిపోవడంతో దోమల సమస్య అధికంగా పెరిగిందని ఈ దోమల సమస్య నివారించేందుకు అధికారులు శ్రద్ధ తీసుకోవాలని కోరారు. నగరంలో దివంగత నేత వంగవీటి మోహన్ రంగ విగ్రహాలను అడ్డుపడటం సరికాదని ఆవేదన చెందారు.



## బెజవాడను రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది

**సిపిఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు**

నగరాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని సిపిఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు ఆరోపించారు. ముఖ్యంగా నగరంలో ఉన్న 16 రోడ్లను పి పిపి పద్ధతుల్లో 23 కిలోమీటర్లు అమ్మకానికి పెట్టడం చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం లో రోడ్లు అమ్మకాల విషయాన్ని సిపిఎం పార్టీ తరపున ప్రజల పక్షాన ప్రశ్నించామని చెప్పారు. కౌన్సిల్ వద్ద సిపిఎం కార్పొరేటర్ సత్యబాబు వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పని చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ నగరంలో రోడ్లను అమ్మకానికి పెట్టడం సరికాదని, ఈ పద్ధతిని విరమించుకోవాలని కోరారు

## బెజవాడాభివృద్ధే వైసీపీ లక్ష్యం

**పిపిపి విధానంలో రోడ్లను ప్రైవేటుపరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్రపన్నింది**

**అందుకే కౌన్సిల్ లో తిరస్కరించాం**

**మేయర్ రాయన భాగ్యలక్ష్మి**

విజయవాడ కార్పొరేషన్ మేజర్ న్యూస్: నగరంలో ప్రధానమైన రోడ్లను పిపిపి పద్ధతిలో ప్రైవేటు పరం చేసే అంశాన్ని కౌన్సిల్లో తిరస్కరించామని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. 165 అంశాలపై కౌన్సిల్ సమావేశంలో చర్చించి, నగరాభివృద్ధి కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని ఆమె చెప్పారు. నగరాభివృద్ధి కోసం కార్పొరేటర్లు, అధికారులు వివిధ అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం అనంతరం నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ నగరపరిధిలో 16 ప్రధాన రహదార్లను పిపిపి పద్ధతిన కేటాయించే అంశాన్ని కౌన్సిల్ లో అడ్డుకున్నామన్నారు. నగరంలోని మూడు నియోజక వర్గాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా అనేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగరంలోని కాలవల్లో పెరిగిపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రంగా ఉంచేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నామని చెప్పారు. ముఖ్యంగా దోమలు సమస్య కారణంగా నగరంలోని అనేక డివిజన్ లో ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, ప్రజల ఆరోగ్య సమస్యను దృష్టిలో ఉంచుకొని దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. నగరం లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు. నగరంలో నగరపాలక సంస్థ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని వివిధ డివిజన్ల కార్పొరేటర్లు కౌన్సిల్ దృష్టికి తీసుకురావడం జరిగింది అని చెప్పారు.




## ఎస్ఐను కలసిన టీడీపీ

ఘంటసాల, మేజర్ న్యూస్ : ఘంట సాల ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వేమన చందనను, తాడేపల్లి గ్రామ ప్రముఖులు, తెదేపా సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ శనివారం మర్యాద పూర్వకంగా కలసి బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్థిక సహాయం అందజేత

మైలవరం, మేజర్ న్యూస్ : మైలవరంలో సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలుసుకొని ఆర్థిక సహాయం అందించిన తెలుగు యువత అ ధ్యక్షులు లంక నితీష్ బాబు. చిన్నారి పునర్విక (ఎస్ ఎం ఎ) అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న సమాచారం తెలిసిన వెంటనే స్పందించి చిన్నారి పునర్వికకు లంక లితీష్ శనివారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నారి పునర్వికకు వచ్చిన ఈ వ్యాధికి, అత్యవసర చికిత్స, అధిక మొత్తంలో ఖర్చవుతుంది అన్నారు. చిన్నారి చికిత్స నిమిత్తం సొసైటీ నీడ్స్ యూ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫండ్స్ కలెక్షన్ చేస్తున్నందున, మీరు చేసే సహాయం ఈ చిన్నారి పెద్ద జీవితమని, ఈ చిన్నారికి చేసే ఇంజక్షన్ ఎక్కువ ఖర్చుతో ఉందని, ఈ చిన్నారి పునర్విక విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

# అసెంబ్లీలో సమస్యలపై గళం విప్పిన ఎమ్మెల్యే కుమార్ రాజాకు కృతజ్ఞతలు



**పామర్రు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2026 సమావేశాలలో పామర్రు నియోజకవర్గ సమస్యలను బలంగా వినిపించిన నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాకు భారతీయ జనతా పార్టీ పామర్రు మండల అధ్యక్షులు ముదునూరు శివకృష్ణ తమ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. పామర్రు లోని హితం పబ్లిక్ స్కూల్లో శనివారం జరిగిన సమావేశంలో ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం వర్ల కుమార్ రాజా అసెంబ్లీ సభాముఖంగా ప్రత్యేకంగా మాట్లాడి మన నియోజకవర్గానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అభివృద్ధి కార్యక్రమాల కోసం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ప్రత్యేకంగా కోరారని తెలిపారు. అలాగే పామర్రు నియోజకవర్గ ప్రజల సమస్యలు, అవసరాలు, అభివృద్ధి పనులు, రోడ్లు, కాలువలు, ఇరిగేషన్, విద్య, వైద్య రంగాలకు మరిన్ని నిధులు కావాలని అడిగిన విధానం నిజంగా నియోజకవర్గం కోసం కష్టపడే ధైర్యవంతుడైన ప్రజాప్రతినిధి అనే విషయం మరోసారి నిరూపితమైందన్నారు. అంతేకాక గ్రామాల్లో దళిత, ముస్లిం, హిందువుల స్మశాన వాటికల కొరకు ఆయన పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించడం కూడా ఆయన పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి హేమంత్ రెడ్డి, బడే కేశవరావు, సిహెచ్.వీరాంజనేయులు, సిహెచ్.శివరాం ప్రసాద్, స్థానిక నాయకులు మొవ్వ జై కిరణ్, పొట్లూరి పూర్ణచంద్రరావు, వెంకట హరికృష్ణ, మంతెన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య చిత్రపటం నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజా



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నెమ్మలూరు శివారు మలయ్య పున్ పేటలో శనివారం జరిగిన దోనే చైతన్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైతన్య చిత్రపటం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే కుమార్ రాజా కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి



**గుడ్లవల్లేరు ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ :** గ్రామాలను పరిపూర్ణంగా ఉంచుకోవడంలో ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ కోరారు. శనివారం గుడ్లవల్లేరుతో పాటు కౌతవరంలో నిర్వహించిన శానిటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలిస్తూ, చెత్త నిర్వహణ, మురుగు కాలువలను శుభ్రపరిచే పనులు, ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించే చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా చేపట్టిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. గ్రామాలు శుభ్రంగా ఉండటం ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు ఏజేల్ నరసింహారావు, బలగం వెంకటరమణ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు..

## ఓఎస్సార్ పై కార్యదర్శులు, అసిస్టెంట్లకు శిక్షణ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు ఓన్ సోర్స్ రెవెన్యూపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం శనివారం నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామ పంచాయతీల లో స్వంత ఆదాయ వనరులను పెంచడం, పన్నుల వసూళ్లను మెరుగు పరచడం, ఆర్థిక స్వావలంబన సాధించడం వంటి అంశాలపై సమగ్రంగా ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఎంపీడీవోలు వి.ఎలీషా రావు, జి.అంజనాదేవి పాల్గొని పంచాయతీల ఆదాయ వనరుల పెంపుపై పలు సూచనలు చేశారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, స్వర్ణ గ్రామ డిజిటల్ అసిస్టెంట్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. గ్రామ పంచా యితీలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే పన్ను వసూళ్లు సమర్థవంతంగా జరగాలని ఎంపీడీవో ఇమ్రాన్ ఈ సందర్భంగా తెలిపారు. శిక్షణ ద్వారా గ్రామ స్థాయిలో ఆదాయ వనరుల పెంపుపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించబడినట్లు తెలిపారు.

## రూ.కోటితో చిట్టూరు రహదారి నిర్మాణ పనులు ప్రారంభం



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ కృషితో గత 5 సం" గా రహదారి గోతులు పడి ఇబ్బందులు పడిన ప్రజలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. కోటి రూ" నిధులతో పూషడం నుంచి మల్లాయి చిట్టూరు వరకు నూతన రహదారి నిర్మాణ పనులు శనివారం గ్రామపంచాయితీ సర్పంచ్ ఆవుల రేవతి, నీటి సంఘం అధ్యక్షులు ఆవుల ధర్మ వెంకట నరసయ్య ప్రారంభించారు.

# “వరల్డ్ రెడ్ బుక్ డే“




**మొవ్వ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చినముత్తేవి గ్రామశీలో మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అజయ్ భవనంలో కామ్రేడ్ మద్దుల.బసవరావు అధ్యక్షతన వరల్డ్ రెడ్ బుక్ డే సందర్భంగా సమావేశం నిర్వహించారు. “సామ్రాజ్యవాదం పెట్టుబడిదారి విధానపు అత్యున్నత దశ“ కామ్రేడ్ లెనిన్ రచించిన బుక్ పై వివరణ ఇవ్వటం జరిగినది. ప్రపంచ రాజకీయ ఆర్థిక వ్యవస్థలపై సామ్రాజ్యవాద దేశాల ప్రభావం ఏ విధంగా పడుతుందో వివరించడం జరిగింది. ప్రస్తుతం అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రపంచంలో అనేక చిన్న దేశాలపై విధించిన సుంకాలతో, ఆంక్షలు ఏ విధంగా దోపిడీ తో కూడిన విధానం అలంబిస్తుందో వివరించడం జరిగింది. అమెరికా – భారత దేశాల మధ్య వాణిజ్య ఒప్పంద వలన భారతదేశ రైతాంగాం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడ్డాయని పలువురు సిపిఎం పార్టీ నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శీలం. నారాయణరావు, మండల కమిటీ సభ్యులు ఉప్పలపు వెంకటాద్రి, బొల్లా. సుబ్రహ్మణ్యేశ్వర రావు, మాదాసు. నాగులు, సీనియర్ సభ్యులు మద్దుల బసవరావు, బత్తిన రామచంద్రరావు,పార్టీ సభ్యులు కొనకళ్ళ రాంబాబు, కొడాలి శ్రీనివాస్ రావు, పామర్తి శీను, జొన్నలగడ్డ వాసు, శ్రీవిద్య లోకేశ్వరి, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



## పశు వికాస్ డే ద్వారా సర్వోత్తం సేవలో ముందంజలో ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్

**ఏలూరు మేజర్ న్యూస్ :** ప్రముఖ ఎన్బీఎఫ్సీల్లో ఒకటైన ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్, పశువుల సంక్షేమం, గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం పశు వికాస్ దినోత్సవం (పీవీడీ) 8వ ఎడిషన్ను విజయవంతంగా నిర్వహించింది. 'సర్వోత్తమ సేవ: పశు, పరివార్ ఔర్ ప్రగతి' అనే ఇతివృత్తంతో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం, పశువుల ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు, స్థిరమైన పురోగతిని బలోపేతం చేయడం ద్వారా సమగ్ర గ్రామీణ అభివృద్ధికి సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటించింది. 2014లో ప్రారంభించబడిన పశు వికాస్ దినోత్సవం, ఉచిత పశువైద్య సేవలు, నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందించడం ద్వారా పశువుల యజమానుల కీలకమైన ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీరుస్తుంది. గత కొద్ది సంవత్సరాలుగా, ఈ కార్యక్రమం దేశంలోనే అతిపెద్ద ఒకరోజు పశువుల సంక్షేమ కార్యక్రమాలలో ఒకటిగా అభివృద్ధి చెందింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో, పశు వికాస్ దినోత్సవం 47 ప్రదేశాలలో నిర్వహించబడింది. మొత్తం మీద 8,350కి పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించింది, 2,300కి పైగా గృహాలకు ప్రయోజనం చేకూర్చిందని ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈఓ రవి నారాయణన్ పేర్కొన్నారు.

## లోన్ యాప్లకు యువకుడు బలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం కాసాని గూడెం ప్రాంతం కు చెందిన ఈడే గిరీష్ కుమార్ (28) అనే యువకుడు లోన్ యాప్ సిబ్బంది వేధింపులు తాళలేక శుక్రవారం పాయిజన్ సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. లోన్ యాప్ వేధింపులు తాళలేక అర్ధాంతరంగా యువకుడు తనువు చాలించడం స్థానికంగా కలకలం సృష్టించింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఈడే గిరీష్ కుమార్ అనే యువకుడు నిమ్మకూరు బెల్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. మచిలీపట్నం కాసాని గూడెం రామాలయ ప్రాంతంలో తన తల్లితో కలిసి నివాసం ఉంటున్నాడు. తల్లి గృహిణి గా ఉంటుంది. తండ్రి ఇటీవల మరణించడంతో కుటుంబ పోషణ బాధ్యత యువకుడు పై పడింది. యువకుడు ఈ మధ్యకాలంలో ఆర్థిక అవసరాల నిమిత్తం ఓ లోన్ యాప్లో రూ.70 వేల లోన్ తీసుకున్నాడు. ప్రతి నెల లోన్ యధావిధిగా చెల్లిస్తున్నాడు. అయితే కొన్ని నెలలుగా ఆర్థిక ఇబ్బందులు రావడంతో లోన్ చెల్లించడంలో ఇబ్బందులు ఎదుర్కోవటంతో లోన్ యాప్ సిబ్బంది వేధింపులకు గురి చేస్తున్నారు. లోన్ యాప్ సిబ్బంది వేధింపులు ఎవరితో చెప్పుకోలేక, వేధింపులు రోజురోజుకీ మితిమీరటంతో యువకుడు గత్యంతరం లేని పరిస్థితులలో పాయిజం సేవించి మృతి చెందాడు. యువకుడు మృతితో కాసాని గూడెం ప్రాంతం ఒక్కసారిగా శోకసముద్రంలో మునిగింది. ఆ ప్రాంతమంతా విషాద ఛాయలు అలుముకున్నాయి. లోన్ యాప్ వేధింపుల వల్ల యువకుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వేర్వేరు గ్రామాలలో జూదం ఆడుతున్న 11 మంది అరెస్ట్





**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేర్వేరు గ్రామాలలో జూదం ఆడుతున్న 11 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 2800 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పామరు ఎస్సై- 2 విజయభాస్కర్ తెలిపారు. మండల పరిధిలోని అడ్డాడ గ్రామంలో జూదం ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 1600 రూపాయలు నగదు, అలాగే ఐనంపూడి గ్రామంలో ఆరుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 1200 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. అరెస్ట్ చేసిన 11మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయభాస్కర్ తెలిపారు.



## కృష్ణా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్రా - స్వచ్ఛాంధ్రా కార్యక్రమాన్ని పలు గ్రామాల్లో ఉత్సహంగా నిర్వహించారు. జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో అంకురించిన ఉన్నత్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని కృష్ణా యూనివర్సిటీ జాతీయ సేవా పథకం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తోంది. వర్సిటీ ఉపకులపతి ఆచార్య కే రాంజీ ప్రోత్సాహంతో వర్సిటీ చుట్టుపక్కల గ్రామాల్లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహిస్తూ తన వంతు పాత్ర పోషిస్తుంది. కార్యక్రమంలో భాగంగా శనివారం కృష్ణా యూనివర్సటీ క్యాంపస్‌లోని 8 ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఆయా ప్రోగ్రాం ఆఫీసర్లతో పల్లె తుమ్మలపాలెం, కోన, పోలాటి తిప్ప, రుద్రవరం, శారద నగర్, గుండు పాలెం, ఆర్ గొల్లపాలెం గ్రామాలలో వాలంటీర్లతో పలు పారిశుధ్య కార్యక్రమాలు, అవగాహనా సదస్సులు, ర్యాలీలతో ఆయా గ్రామస్తులతో స్థానిక పంచాయితీ అధికారులతో మమేకమవుతూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డా. పి గోపి, ఆర్.దుర్గాప్రసాద్, కె కవిత,డా. శేషారెడ్డి, శాంతి కృప, డా. సల్మా బేగం,రంగశ్రీ మరి కొంతమంది బోధనా సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.

## కళా పీఠంలో మాతృభాషా దినోత్సవం



**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాట్య క్షేత్రం కూచిపూడి లో గలపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళా పీఠంలో శనివారం ఉపకులపతి( ఇన్చార్జి) ఆచార్య డి.మునిరత్నం నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ఎం. శ్రీనివాసరావు ఆదేశాలతో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చింతా రవి బాల కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగు భాష ప్రాశస్త్యం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం లో కళా పీఠంబోధన, బోధనేతర సిబ్బంది,విద్యార్థులుపాల్గొన్నారు.

## డిగ్రీకళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర



**మొవ్వ మేజర్ న్యూస్:** స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన మొవ్వ వివిఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాధవి,కన్వీనర్ డాక్టర్ ఎం.అనిల్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద్ర ప్రతిజ్ఞ నిర్వహించారు.శ్రమదానం చేసి పరిశుభ్రత ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పాన్ని కట్టుబడి ఉంటామని,ప్లాస్టిక్ నిర్మూలన చేయాలని పిలుపునిచ్చి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ టి.శ్రీకాంత్, వైస్ ప్రిన్సిపాల్ కే.ఆర్. మంజుల,అధ్యాపకులు జగదాంబిక, డాక్టర్ సిహెచ్. ఆనంద్ కుమార్, డాక్టర్ ఎం. సుందర రావు డాక్టర్ రజనీకాంత్, రఫియా, ఫిజికల్ డైరెక్టర్ మణి ప్రసాద్, డాక్టర్ వై. సునీత, ఎం. సత్యనారాయణమూర్తి పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చడమే నా లక్ష్యం..






**గన్నవరం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చడమే తన లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం చేశారు. బుద్దవరం గ్రామంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీలో పాల్గొని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత దశాబ్దకాలంగా గన్నవరం, బుద్దవరం, కేసరపల్లి ప్రాంతాల్లో ప్రజలను వేధిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపానని తెలిపారు. ప్రత్యేక వాహనం ను కొనుగోలు చేసి, పేరుకుపోయిన చెత్తను గుంటూరు జిందాల్ ప్లాంట్‌కు తరలించడం ద్వారా ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో కాలుష్యానికి అడ్డుకట్ట వేశామని వివరించారు. విజయవాడ రూరల్ మండల పరిధిలోని రామవరప్పాడు వంటి పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం వల్ల పారిశుధ్య కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రామవరప్పాడు పంచాయతీలో దాదాపు రూ. 4. 5కోట్లు దోచుకున్నారని, దీనిపై ఇప్పటికే అధికారులు నోటీసులు కూడా ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో రామవరప్పాడుతో పాటు మరో 8 గ్రామాలను విలీనం చేయాలని ముఖ్యమంత్రిని కోరానని, తెలిపారు. కృష్ణా యూనివర్సిటీకి నైనవరంలో స్థలం కేటాయింపు వేగవంతం చేయాలని అసెంబ్లీలో కోరినట్లు వెల్లడించారు.

అలాగే సి డాక్ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపానని, కేంద్ర ప్రభుత్వం రూ. 200 కోట్ల పెట్టుబడితో ముందుకు వస్తే స్థానిక యువతకు ఐటీ ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, తన పదవీ కాలం ముగిసే లోపు నియోజకవర్గ దశ-దిశ మారుస్తానని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం మండల టీడీపీ అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, బుద్ధవరం గ్రామ టీడీపీ అధ్యక్షులు బొప్పూడి ప్రవీణ్, బుద్ధవరం పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీనివాసరావు, మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ నాయకులు కంభంపాటి లక్ష్మీ నరసమ్మ, జొన్నలగడ్డ సుధాకర్, గొంది నరేంద్ర, బోడపాటి రవి, గొంది శివ, కారంపూడి సాంబశివ రావు, మేడేపల్లి రమ, పాలడుగు నాని, కొమ్మురాజు సుధీర్, అన్నే హరికృష్ణ, షేక్ కరీముల్లా, కోసూరి వెంకటేష్, బేతాళ ఈశ్వర్, నక్క ఆదినారాయణ, తల్లిబోయిన అంకాలు, చోడవరపు ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## తాడంకి రామాలయ ప్రతిష్టా మహోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**పామర్రు మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిధిలోని తాడంకి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరిగే ప్రతిష్టా మహోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆలయ కమిటీ ప్రతినిధులు స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. శనివారం పామర్రులోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కుమార్ రాజాను కలసిన ఆలయ కమిటీ ప్రతినిధులు ఆలయ నిర్మాణానికి సంబంధించిన వివరాలను తెలిపారు. గ్రామస్తుల విరాళాలతో నూతన ఆలయాన్ని నిర్మించడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు వివరించారు. ఈనెల 24, 25, 26 తేదీలలో జరిగే నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలకు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా నిర్వాహకులు కోరారు. తాడంకి గ్రామ మాజీ సర్పంచ్ జక్కా శ్రీనివాసరావు, గురజాడ పి.ఏ.సి.ఎస్. చైర్మన్ కొండేటి సత్యనారాయణ, దేవాలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారిలో ఉన్నారు. అలాగే పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ లకు కూడా ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# మన భాషను ప్రేమిద్దాం - భాషలన్నింటినీ గౌరవిద్దాం..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రపంచ మాతృభాషా దినోత్సవం సందర్భంగా వెలుగు ఫౌండేషన్, తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్యల సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలుగుతల్లి విగ్రహానికి విశేషపూజలు జరిగాయి. ఏపీఎస్ఆర్టీసీ మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజు, వెలుగు ఫౌండేషన్ బాధ్యులు చందమామ బాబు, తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య బాధ్యులు మడమల రాంబాబు, అప్పినేడి పోతరాజు, కంచనపల్లి కృష్ణమోహనరావు, ఆర్ వి వి వసంతరావు, పుప్పాల సాంబ శివాజీ, ఎర్రపోతు నాగ వెంకట సురేష్ బాబు, అంబటిపూడి సుబ్రహ్మణ్యం, తదితరులు హాజరై మన మాతృభాషాభివృద్ధికి సమాలోచన చేశారు.ఏపీఎస్ఆర్టీసీ మచిలీపట్నం డిపో మేనేజర్ టి పెద్దిరాజు మాట్లాడుతూ ప్రపంచంలో అనేక భాషలు ఉన్నాయి, అన్ని భాషల పరిరక్షణ ద్వారా ప్రపంచం మరింత మైత్రియుతంగా మారుతుంది. మన మాతృభాషను ప్రేమిద్దాం - అన్ని భాషలనూ గౌరవిద్దాం పరిరక్షిద్దాం.. కాపాడుకుందాం.. అంటూ పిలుపునిచ్చారు.చందమామ బాబు మాట్లాడుతూ, భాష ద్వారా మనం మన సంప్రదాయాలని నమ్మకాలని తరతరాలకు అందించగలం. మన భాషా సంపదను పెంపొందించేందుకు పుస్తకాలు చదవాలి కథలు కవితలు రచించాలి అన్నారు. తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య సహాధ్యక్షులు మడమల రాంబాబు మాట్లాడుతూ పాఠశాలల్లో తెలుగు వెనకబడుతున్నదని తగిన చర్యలు తీసుకోవాలని, వివిధ ఉపాధ్యాయ సంఘాల వారు భాషాభివృద్ధికి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య ప్రధానకార్యదర్శి అప్పినేడి పోతురాజు మాట్లాడుతూ 1952లో పాకిస్తాన్ ప్రభుత్వం ఉర్దూని ఏకైక అధికారభాషగా ప్రకటించినప్పుడు బంగ్లాదేశ్ ప్రజలు తమ మాతృభాష బంగ్లాకు గుర్తింపు ఇవ్వాలని నిరసనలు చేపట్టిన నేపథ్యంలో ఢాకా నగరంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల జ్ఞాపకార్థం 1999లో ఫిబ్రవరి 21ని ప్రపంచ మాతృభాషా దినోత్సవంగా యునెస్కో ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మచిలీపట్నంలో అనేక సాంస్కృతిక సాహితీ సంస్థలు మన తెలుగు భాషకు చేస్తున్న సేవలను, కార్యక్రమాలను గురించి వివరించారు.ఏపీటీఎఫ్ నాయకులు అంబటిపూడి సుబ్రమణ్యం మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో మాట్లాడే భాషలను సంరక్షించేందుకు ప్రభుత్వం, అనేక సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలన్నారు. మాతృభాషతో పాటు ఇతర భాషలను నేర్చుకుని ప్రపంచంతో అనుసంధానం కావాలన్నారు. తెలుగు భాష సాంస్కృతిక సమాఖ్య కార్యదర్శి ఎర్రపోతు నాగ వెంకట సురేష్ బాబు మాట్లాడుతూ తెలుగు నాట వెలుగు ఫౌండేషన్, తెలుగు భాషా సాంస్కృతి సమాఖ్య, ఆంధ్ర సారస్వత సమితి, సాహితీ మిత్రులు లాంటి సంస్థలు సాహితీ సాంస్కృతిక సేవా రంగాలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ మన మాతృభాష వారసత్వాన్ని కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. **మనం నిర్వర్తించవలసిన కర్తవ్యాలు:** 1. మాతృభాషలో మాట్లాడడాన్ని చదవడానికి రచన చేయడానికి ప్రోత్సహించాలి, 2. పిల్లలకు మాతృభాషలో ప్రాథమిక విద్యను అందించాలి, 3. భాషా సంరక్షణ కోసం ప్రభుత్వాలు విద్యాసంస్థలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి, 4. సాంప్రదాయ భాషలను కవిత్వాన్ని సాహిత్యాన్ని రక్షించేందుకు ప్రయత్నించాలి, 5. భాష మన మనుగడుకు పునాది. భాషను ప్రేమిద్దాం,గౌరవిద్దాం,తరతరాలకు అందిద్దాం, ఉదయం శుభారంభంగా జరిగిన ఈ కార్యక్రమంలో వెలుగు ఫౌండేషన్ సభ్యులు కంచనపల్లి కృష్ణమోహనరావు, రేపల్లె వెంకట వీర వసంతరావు, తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య కార్యవర్గ సభ్యులు పుప్పాల సాంబ శివాజీ హాజరై అందరికీ ప్రపంచ మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పర్యావరణ పరిరక్షణకు, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రికొల్లు రవీంద్ర ప్రజలకు పిలుపునిచ్చారుశనివారం నగరంలోని కలెక్టరేట్ సమీపంలో బాల భవన్ బ్యాడ్మింటన్ కోర్టు ప్రాంగణం, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో జరిగిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రిజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, పలువురు జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రాంగణంలోని చెత్తాచెదారాలను పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రం చేశారు. పారిశుద్ధ కార్మికులు అందరితో కలిసి మంత్రి జిల్లా కలెక్టర్ ఆర్టీసీ చైర్మన్ ఫోటో దిగారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్య మంత్రి ఏదో ఒక చోట స్వయంగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమం దాదాపు సంవత్సర కాలంగా జరుగుతుందన్నారు. జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చాలా పెద్ద ఎత్తున స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరుగుతోందని ప్రశంసించారు. మచిలీపట్నం నగరం స్వచ్ఛత కార్యక్రమాల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినందుకు జిల్లా కలెక్టర్‌ను, మునిసిపల్ కమిషనర్ను అభినందిస్తున్నామన్నారు. రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో తప్పకుండా భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛమైన నీరు, గాలి వాతావరణం తోపాటు మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. పర్యావరణంలో ఉండే కొన్ని బ్యాక్టీరియాలే రోగాలకు కారణమవుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల 3 వ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినెలా ఒక ఇతివృత్తం(థీమ్)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఈసారి జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్ అనే ఇతివృత్తంతో కార్యక్రమాన్ని చేపట్టామని, దీని ప్రధాన ఉద్దేశం చెత్తాచెదారాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తబుట్టలోనే వేసే కార్యక్రమాన్ని ప్రజలందరికీ తెలియజేసి చైతన్య పరచాలన్నారు. జిల్లాలో ప్రతి 3 వ శనివారం ఒక్కోసారి ఒక ప్రదేశాన్ని ఎంచుకొని శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం బాల భవన్....బ్యాడ్మింటన్ కోర్టు ప్రాంగణంలో శుభ్రం చేస్తున్నామన్నారు.బాల భవన్ సమీపంలో మురుగునీరు నిలబడిపోయి గుర్రపు డెక్క అంతా పెరిగిపోయిందన్నారు. ఈ విషయమై మంత్రి ఆ గుర్రపు డెక్క తొలగించాలని ఆదేశించారన్నారు. అక్కడ పరిస్థితి పరిశీలిస్తే మురుగునీటి వ్యవస్థ సరిగా లేదని గుర్తించామని తగిన చర్యలు తీసుకొని కాలువ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అంతేకాకుండా గుర్రపు డెక్కను తొలగించి ప్రహరీ నిర్మాణం కూడ చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి మంచి ప్రదేశంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రతి నెల మూడో శనివారం ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమం బరువు అనుకోకుండా బాధ్యతగా భావించి పాల్గొనాలన్నారు. జిల్లాలో పర్యావరణ పరిరక్షణకు, స్వచ్ఛమైన గాలి కోసం ప్రతి శనివారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సైకిల్ పైన గాని కాలినడకన గాని రావాలని తీర్మానం చేసుకున్నామని ఆ ప్రకారంగా కొన్ని వారాలుగా ఆ పద్ధతిని పాటిస్తున్నామన్నారు. తద్వారా ప్రజల ఆరోగ్యం బాగుపడుతుందన్నారు. అందరిలోనూ రాను రాను మార్పు వస్తుందని ఇది ఒక శుభ పరిణామం అన్నారు. ప్రతి కార్యక్రమానికి మంత్రివెన్నుగనుగా ఉండి ముందుకు నడిపిస్తున్నందుకు వారికి జిల్లా యంత్రాంగం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. బుధవారం మంత్రితో కలిసి ఈ సైకిల్ కార్యక్రమాన్ని ప్రారంభించామని కొంతమంది చాలా దూరం నుండి వస్తున్నామని ఈ సైకిల్ కావాలని కోరడంతో చాలా రాయితీ ధర 34 వేల రూపాయల నుండి 24 వేల రూపాయలకు తగ్గించి అమ్ముతున్నారని ఎవరైనా ఆసక్తి ఉంటే డిఆర్డిఏ పి.డి.కి వారి పేర్లను ఇచ్చిన పక్షంలో ఈసారి వచ్చే సైకిళ్లను ఇచ్చే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు.తదనంతరము ఇండోర్ స్టేడియంలో మంత్రి, కలెక్టరు కాసేపు ఆటవిడుపుగా షటిల్ బ్యాడ్మింటన్ ఎంతో చక్కగా ఆడి అందరిని ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, జిల్లా ఖజానా అధికారి రవికుమార్,మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, డిఎస్డివో ఝాన్సీ లక్ష్మి, మత్స్యశాఖ అధికారి అయ్యా నాగరాజా, ఆర్డీవో పోతురాజు, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర ప్రసాద్, అర్బన్ బ్యాంకు చైర్మన్ దిలీప్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ తదితర అధికారులు అనధికారులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## బుద్ధవరంలో అభయ ఆంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవం

### పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యార్లగడ్డ





**గన్నవరం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం బుద్ధవరం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రముఖ అర్చకులు పండితులు శ్రీమాన్ గుదిమెళ్ల దిలీప్ కుమార్ ఆచార్యుల పర్యవేక్షణలో తెల్లవారుజాము నుండే స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. స్వామివారికి పంచామృత అభిషేకం, నవరసాభిషేకం, సింధూరాభిషేకంతో పాటు వివిధ రకాల పుష్పాలతో పుష్పాభిషేకం నేత్రపర్వంగా నిర్వహించారు. అనంతరం లోకకల్యాణార్థం గణపతి హోమం, లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ హోమం, ఆంజనేయ హోమం, శాంతి హోమాలను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఈ వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన హోమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తరించారు. ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన యాగశాలలో జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో భారీగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గన్నవరం పరిసర ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని, అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



## మై టీడీపీ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలి

**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త టీడీపీ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ్ విజ్ఞప్తి చేశారు. శనివారం మండల పరిధిలోని వల్లూరుపాలెం గ్రామంలో స్టేట్ టూ బూత్, లీడర్ టు కేడర్ గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి సంబంధించిన ప్రతి సమాచారం ఈ యాప్ లో కార్యకర్తలకు అందుబాటులో ఉంటుందన్నారు. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమం ఈ యాప్ ద్వారా క్రింది స్థాయి కార్యకర్త వరకు తెలుసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా లభిస్తుంది అన్నారు. అంతేకాక కోటం ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చున్నారు. కావున ప్రతి ఒక్కరు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు టౌన్ పి-4 కార్యాలయం వద్ద బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ (హైదరాబాద్) ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం, క్యాన్సర్ అవగాహన సదస్సును స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామర్రు పరిసర గ్రామాల ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో నందమూరి బాలకృష్ణ ప్రత్యేకంగా పామర్రు నియోజకవర్గం పై అభిమానంతో ఈ శిబిరంను ఏర్పాటు చేసినట్లు పేర్కొంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అవగాహన సదస్సులో వైద్యులు చెప్పే విషయాలను గ్రహించి అందుకు అనుగుణంగా తమ ఆహారపు అలవాట్లను, ఇతర అలవాట్లను మానుకోవాలని సూచించారు. అలాగే ఈ శిబిరంలో వైద్యులు పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ వ్యాధి లక్షణాలు నిర్ధారిస్తారని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా క్యాన్సర్ హాస్పిటల్‌కి చెందిన వైద్యులతో కొద్దిసేపు ముచ్చటించి ఈ శిబిరం యొక్క ఆవశ్యకత గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ శిబిరం ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అద్దంకి నాంచారమ్మ గ్రామోత్సవం ప్రారంభం



**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవి మండలం పెదప్రోలు శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి అమ్మవారి వార్షిక సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం పెదప్రోలు గ్రామోత్సవాన్ని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి ప్రారంభించారు. అమ్మవారు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పసుపు కుంకుమలు అందుకునేందుకు బయలుదేరారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ ను ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి ఆకుల వెంకట్రామయ్య, కూరపాటి కోటేశ్వరరావు, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుర్రా గురుప్రసాద్, కమిటీ పెద్దలు సత్కరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాదెళ్ల శరత్చంద్రబాబు, మాజీ చైర్మన్ యడ్లపల్లి బుజ్జి, యన్నం రత్నారావు, సాంబశివరావు, కూరపాటి సుబ్బారావు, గౌరం హర్షవర్ధన్, యన్నం రత్తయ్య, పవన్ సాయి కృష్ణ, నాగార్జున, సుబ్బారావు, బాచు రాంబాబు, యడ్ల శేషు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ప్రజారోగ్యం, ప్రజా సంక్షేమాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందించినందుకు గానూ గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.యశస్విని, ఉపాధి హామీ ఎపిఎం స్ఫూర్తి జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డులను రిపబ్లిక్ డేకి జిల్లా స్థాయి ఉన్నతాధికారులు చేతుల మీదుగా అందించారు. అధికారులను శనివారం ఎంపీపీ కొడాలి సురేష్, ఎంపీడీవో ఎండి ఇమ్రాన్, తహసిల్దార్ బి.లోకరాజు శనివారం ఘనంగా సన్మానించారు.

# మన నగరం మనందరి బాధ్యత



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** మన నగరం, మనందరి బాధ్యతని, విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం ఉదయం పున్నమి ఘాట్ భవానిపురంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆధ్వర్యంలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్య లక్ష్మి మాట్లాడుతూ మన నగరం, మనందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్వహించి నగరంలో వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పోయకుండా కేవలం చెత్తబుట్టలోనే వేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నగరంలో పారిశుద్ధ్య కార్మికులకు తోడుగా ఉండాలని అన్నారు.

ఈ సందర్భం గా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ వ్యర్థాలను కేవలం చెత్తబుట్టలోనే వేయాలని ఇంటి వద్దనే వ్యర్థాలను విభజించి నగరపాలక సంస్థ వారికి అప్పజెప్పాలని ఎరువు, నీలం, పచ్చ బుట్టలను సద్వినియోగం చేసుకోవాలని, హానికరమైన వ్యర్థాలు వేరే చెత్తబుట్టలో వేస్తే పారిశుద్ధ్య కార్మికులు వాటిని తీసేటప్పుడు వారికి ప్రమాదం కలిగే అవకాశం ఉంటుందని కావున దాని గమనించి ప్రజలందరూ వ్యర్థాలను వేరుచేసి పరిశుద్ధ కార్మికులకు ఇవ్వాలని అన్నారు.

తదుపరి దోమలు పెరగకుండా ఎలా నిర్మూలించాలని వంటి అంశాలపై అక్కడికొచ్చే ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్, ఇంట్లోనే ఎరువులు తయారు చేసే స్టాల్, వ్యర్థాలను రీసైకిల్ ఎలా చేయాలి అని అవగాహన కల్పించే స్టాల్స్‌ను సందర్శించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జీరో వేస్ట్ లిటర్ గురించి, చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేయొద్దు చెత్తబుట్టనే వాడండి అనే నినాదాలతో ర్యాలిని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) విజయలక్ష్మి, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, బయాలజిస్ట్ కామేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ నేతలకు సిగ్గుంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నంలో,మాట్లాడుతూ,ప్రజలు చిత్తుగా ఓడించినా, వారి అరాచకాలన్నీ చూసి ప్రజలు ఛీదరించుకుంటున్నా.ఇంకా వైసీపీ నాయకులు బరితెగించి మాట్లాడుతున్నారు.బందరులో పిచ్చికుక్క కరిచిన పేర్ని నాని ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదు. ఏదో ఒకటి వాగి సోషల్ మీడియాలో పెట్టి హడావుడి చేయడం తప్ప చేసిందేమీ లేదు. నారా లోకేశ్, నారా చంద్రబాబు గురించి మాట్లాడే కనీస అర్హత కూడా పేర్ని నానికి లేదు. ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా భయపడి పారిపోయిన వ్యక్తి పేర్ని నాని. కొడుకుని నిలబెడితే 50 వేల భారీ తేడాతో ఓడించారు. బందరు ప్రజలు కాదు కదా.. బందరులోని పిచ్చి కుక్కలు కూడా పేర్ని నానిని పట్టించుకోవు.నారా లోకేశ్ కి క్రికెట్ అంటే ఇష్టం.స్వయంగా చూద్దానికి సొంత ఖర్చులతో వెళ్లారు. అందులో తప్పేంటి.? అదేమైనా మీలా గంట అరగంట, సుకన్య అనే లాంటి దిక్కుమాలిన కార్యక్రమాలు కావు కదా? క్రికెట్ బెట్టింగులు, పేకాట క్లబ్బులో కాదు కదా? బోర్డింగ్ పాసులు చూపించాలని అడగడానికి సిగ్గనిపించడం లేదా? గూగుల్ సంస్థను దేశంలో ఎన్నో రాష్ట్రాలు పోటీ పడినా ఏపీకి తీసుకొచ్చిన వ్యక్తి నారా లోకేశ్. అలాంటి వ్యక్తి గురించి,అతని వ్యక్తిగత జీవితం గురించి విమర్శలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకునేది లేదు. తిరుపతి లడ్డూలో చేయాల్సిన ఘోరాలన్నీ చేశారు. మీరు పొర్లు దండాలు పెట్టినా గానీ కాలం నుండి తప్పించుకోవడం సాధ్యం కాదు.పేదలకు చెందిన 8000 బస్తాల పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కేసి, డబ్బులు కట్టేశాను కదా అని చెప్పిన నీకు లోకేశ్ గురించి మాట్లాడే అర్హత ఉందా? గత ఐదేళ్లలో సుమారు రూ.250 కోట్ల ప్రజా సొమ్మును జగన్ రెడ్డి సొంత పర్యటనల కోసం వాడుకున్నట్లు ఆర్టీఐ ద్వారా తెప్పించిన సమాచారంలో ఉంది. వ్యక్తిగత పర్యటనల పేరుతో లండన్ పర్యటనలన్నీ ప్రజల సొమ్ముతోనే చేశారు. 2019-20లో రూ.31.43 కోట్లు, 2020-21లో రూ.43 కోట్లు, 2021-22లో రూ.49.45 కోట్లు, 2022-23లో రూ.47.18 కోట్లు, 2023-24లో రూ.50 కోట్లు మొత్తంగా రూ.222.85 కోట్లు విదేశీ పర్యటనల పేరుతో ఖర్చు చేశారు. ఫిక్సిడ్ వింగ్ విమాన సంస్థకు రూ.112.50 కోట్లు,హెలికాప్టర్ రైడ్లకు రూ.87.02 కోట్లు చొప్పున ఖర్చు చేశారు. తాడేపల్లి నుండి తెనాలి వెళ్లడానికి కూడా హెలికాప్టర్ వాడేసోళ్లు. ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారు కాస్త ఇంగితంతో మాట్లాడాలి. ముఖ్యమంత్రి గురించి కూడా ఏకవచనంతో మీ బాబు అంటూ మాట్లాడుతున్నాడు. మేము అలా మాట్లాడలేం అనుకుంటున్నారా? సొంత బాబాయిని అత్యంత కిరాతకంగా బాత్రూంలో హత్య చేసి, అధికారాన్ని అడ్డం పెట్టుకుని నిందితులను కాపాడారు. ఇంతటి క్రూరమైన జగన్ రెడ్డి.బాబాయి హత్యను చంద్రబాబుపైకి నెట్టే ప్రయత్నం చేశారు. ప్రజలు ఛీదరించుకుని 151 సీట్ల నుండి 11 సీట్లకు తొక్కి పెట్టినా ఇంకా బుద్ధి రాకుండా పోయింది.68 లక్షల కిలోల కల్తీ నెయ్యిని వినియోగించి 20 కోట్లకు పైగా లడ్డూలు తయారు చేసి స్వామి వారి పవిత్రతను దెబ్బతీశారు. వారి తప్పుని తప్పించుకోవడానికి హెరిటేజ్‌పై విమర్శలు చేసి కోర్టులో మొట్టికాయలు తిన్నారు.గత ఐదేళ్లలో సాక్షి పత్రికకు యాడ్స్ రూపంలో రూ.200 కోట్లు దోచిపెట్టారు. సచివాలయాలకు సాక్షి పేపర్లు సరఫరా చేసి రూ.150 కోట్ల ప్రజాధనం దోచిపెట్టారు. సొంత కంపెనీలకు లీజులు కట్టబెట్టారు. చంద్ర బాబు ఏ రోజు కూడా హెరిటేజ్‌తో ప్రభుత్వానికి ఎలాంటి ఒప్పందాలు చేసుకున్న దాఖలాలు లేవు.ఎంతో నిబద్ధతతో,విలువలతో, సిఎం చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారు.చివరికి బిల్ గేట్స్ ఏపీకి రావడాన్ని కూడా విమర్శిస్తున్నారంటే ఈ వైసీపీ నాయకులకు బ్రెయిన్స్ ఉన్నాయో లేదో అర్థం కావడం లేదు. పాతికేళ్ల క్రితం బిల్ గేట్స్ రాకతో హైదరాబాద్ ఏ స్థాయిలో అభివృద్ధి చెందిందో అంతా చూశాం.ఇప్పుడు గేట్స్ సంస్థ రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయంలో సహకారం అందించేందుకు ముందుకు వస్తే.. విమర్శలు చేస్తున్నారు.ఐదేళ్ల పాలనలో దోపిడీలు, దుర్మార్గాలకు పాల్పడ్డారు. ఇప్పుడు అభివృద్ధి చేస్తుంటే.. చూసి ఓర్వ లేక కుట్రలు చేస్తున్నారు. కుల మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అసెంబ్లీకి రాకుండా గెలిపించిన ప్రజల్ని మోసం చేస్తున్నారు. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం రాష్ట్రాన్ని ఎలా బాగు చేయాలి, ఎలా అభివృద్ధి చేయాలని ఆలోచిస్తోంది. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలని తపిస్తున్నాం. జగన్ రెడ్డికి వెంకటేశ్వర స్వామివారిపై నమ్మకం లేదు. అన్యమతస్తుడని ఒప్పుకున్నాడు. అలాంటి వ్యక్తికి వెంకటేశ్వర స్వామి వారి గురించి మాట్లాడే కనీస అర్హత లేదు. కౌన్సిల్‌లో కొందరు, బయట మరికొంత మంది పిచ్చి కుక్కలు మొరుగుతున్నాయన్నారు.

# జంక్షన్ పశువుల సంత వ్యవస్థాపకుడు అయినంపూడి సుబ్బారావు కన్నుమూత



**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** హనుమాన్ జంక్షన్ పశువుల సంత వ్యవస్థాపకుడు, బాపులపాడు మాజీ సర్పంచ్ కాకాని అరుణ తండ్రి, కాకాని బాబు మామ అయినంపూడి సుబ్బారావు (90) శుక్రవారం రాత్రి పరమపదించారు. ఆయన మృతితో హనుమాన్ జంక్షన్ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సుమారు 70 సం.ల క్రితమే హనుమాన్ జంక్షన్‌లో పశువుల సంతను స్థాపించి, ఆ ప్రాంతంలో వ్యాపార, వ్యవసాయ రంగాల అభివృద్ధికి బాటలు వేశారు. ఆయన ప్రారంభించిన ఈ సంత దశాబ్దాలుగా నిరంతరంగా కొనసాగుతూ వేలాది మంది రైతులు, వ్యాపారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. ఆర్థిక పరంగా గ్రామీణ ప్రజలకు సంత ఒక కీలక వేదికగా మారడానికి ఆయన కృషి ప్రధాన కారణంగా నిలిచింది. అయినంపూడి సుబ్బారావుకు అరుణ ఒక్కతే కుమార్తె. ఆమె వివాహానంతరం సంత నిర్వహణ బాధ్యతల్లో కాకాని బాబు కూడా చురుకైన పాత్ర పోషిస్తూ వస్తున్నారు. కుటుంబ వారసత్వంగా కొనసాగుతున్న ఈ సంత హనుమాన్ జంక్షన్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. శనివారం ఉదయం హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్డులో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు, అభిమానులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో చలమలశెట్టి రమేష్ బాబు, సుంకర సుభాష్ చంద్రబోస్, వీరమాచినేని సత్యప్రసాద్, అట్లూరి శ్రీనివాసరావు, మారుబోయిన కోటేశ్వరరావు, డాక్టర్ గోగినేని బాలాజీ, దుట్టా శివన్నారాయణ, వేమూరి శ్రీనివాసరావు, చిలకపాటి పండు, నాని, పూర్ణచంద్రరావు, కొండపావులూరి రమేష్, అక్కినేని, వీరమాచినేని నాగయ్య, షేక్ అబీద్, అబ్దుల్ బారి, గరికపాటి ఉమా, మిక్కిలినేని మురళి తదితరులు పాల్గొన్నారు. సినీ నటుడు కాకాని ధర్మ మహేశ్ ఆయన మనుమడు కావడం విశేషం. గ్రామీణ అభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన సుబ్బారావు సేవలను పలువురు కొనియాడారు.

## మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ ఫిబ్రవరి 21 :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ కొడాలి సురేష్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులందరూ ఈ సమావేశంలో హాజరై తమ తమ శాఖల పురోగతి నివేదికలను సమర్పించారు. శాఖల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు, అమలు పరిస్థితులు, పెండింగ్ పనులు వంటి అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించబడింది. ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేయాలని, ప్రజలకు సేవలు సమర్థవంతంగా అందించాలని ఈ సందర్భంగా ఎంపీపీ సురేష్, ఎంపీడీవో ఇమ్రాన్‌లు సూచించారు. మండల అభివృద్ధి కోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ బి.లోకరాజు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఐడిసి డైరెక్టర్‌ని కలిసిన తెదేపా నాయకులు



**జి కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు గ్రామంలోని రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని ని జి.కొండూరు మండలం చిన్న నందిగామ గ్రామ తెదేపా నాయకులు, రైతులు మర్యాదపూర్వకంగా కలిశారు, రెండు చెరువులు కి దాదాపు 1000 ఎకరాలు ఆయకట్టు భూమికి నూతన పంప్ హౌస్ స్కీంను ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు ఉప్పు వెంకటేశ్వరావు, కోయా పాపారావు పాల్గొన్నారు.

### గొల్లపూడి పంట కాలువలో

# కలుషిత రసాయనాలు

### తేలుతున్న చేపలను తినకూడదని హెచ్చరించిన అధికారులు



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** రూరల్ మండలంలోని గొల్లపూడి నుండి ముస్తాబాద్ వెళ్లే నీటి కాలువ లో విషపూరిత రసాయనాలు కలవటం వల్ల చేపలు కప్పలు మృత్యువాత పడ్డాయి. అంబాపురం గ్రామంలోని పాములుకాలువ దగ్గర నుండి పంట కాలువలో ఉదయం 8 గంటల సమయంలో పెద్ద పెద్ద చేపలు,కప్పలు, చిన్న చిన్న రొయ్యలు, గురకలు,ఒక్కసారిగా బయట తేలటం చూసి గ్రామంలోని ప్రజలు గుంపులు గుంపులుగా తేలుతున్న చేపలను చేతులతో పట్టుకొని వెళ్ళిపోయారు. కొద్ది దూరం వెళ్ళే కొద్ది ఒక్కసారిగా తేలుతున్న చేపలతోపాటు,కప్పలు,పాములను చూసి గ్రామ ప్రజలు షాక్ కు గురయ్యారు.ఇదేంటని గ్రామంలోని రైతులు పరిశీలించగా ఏదో విషపూరిత రసాయనాలు కలిసి ఉంటాయని అనుమానం వ్యక్తం చేశారు. నీరు కూడా దుర్వాసన రావటంతో, చేపలు, కప్పలు, పాములు, నీటిపై తెలటం గమనించిన ప్రజలు వెంటనే అప్రమత్తమయ్యారు. ఇది కేవలం ప్రజల ఆరోగ్యం పై నేరుగా దాడి చేస్తున్న పరిస్థితిని గమనించి,గ్రామంలోని రైతులు తక్షణమే ఈ విషయాన్ని అధికారులకు దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న వెంటనే అధికారులు శనివారం మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి శాఖ అధికారులు ఏ ఈ చంద్ర శేఖర్,జి.ప్రసన్న,ఆంజనేయులు తనిఖీ నిమిత్తం గొల్లపూడి, అంబాపురం పాముల కాలువ, నైనవరం, పంట కాలువల్లో తేలుతున్న చేపలను,కప్పలను,పాములను చూసి షాక్ అయ్యారు.నీరు వాసన రావటంతో కాలువలో పారే నీటిని పరీక్షించడానికి శాంపిల్ బాటిల్లో నీటి సమూనాలు సేకరించారు.దయచేసి గ్రామంలోని ప్రజలు కాలువలో తేలుతున్న చేపలను తినకూడదని హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారు ఎవరైనా సరే మీకు తెలిసిన యడల మాకు తెలియజేయాలని సూచించారు. వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పట్టుదల + క్రమశిక్షణ = డాక్టర్ యామిని విశ్వనాథపల్లి

■ మధ్య తరగతి కుటుంబం నుంచి అందరికి ఆదర్శంగా ఆమె ప్రస్థానం ■ పేద, మధ్య తరగతి ఆడపిల్లకు తానో దిక్సూచి







**విజయవాడ, మేజర్ న్యూస్ :** పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని, ఓ మధ్యతరగతి కుటుంబానికి చెందిన డాక్టర్ యామిని విశ్వనాథపల్లి రుజువు చేసింది. తండ్రి ఓ లారీ డ్రైవర్ అయిన తనను కష్టపడి చదివిస్తుంటే ఆ తండ్రే గర్వపడేలా తను వారికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టింది. విజయవాడ, గుణదలకు చెందిన తండ్రి వి.పి.ఎస్.ఎన్.మూర్తి, తల్లి కనకదుర్గ వారి కుమార్తెకు చిన్ననాటి నుండి డాక్టరు అవ్వాలని కోరికతో ఉండేది, తన కోరిక ఎంత ధృడంగా ఉందంటే తన చిన్ననాటి నుంచే పట్టుదలతో చదువుకుంది. ఉన్నత పాఠశాల సెయింట్ జోసెఫ్స్ (ఇంగ్లీష్ మీడియం స్కూల్) నుండి పట్టుదలతో చదివి 9.7% మార్కులు ఉత్తీర్ణురాలైంది. నీట్ పరీక్షలలో బోటని లెక్చరర్ అబ్దుల్ సుబాని (లేటు) పోత్సాహంలో మంచి ఉత్తీర్ణత సాధించింది. పట్టుదల క్రమశిక్షలతో కోనసీమ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (కిమ్స్), అమలాపురంలో డాక్టరేట్ పూర్తి చేసి, డీన్ డాక్టర్ ఆనందాచారి, డాక్టర్ వరదా చేతుల మీదుగా డాక్టర్ పట్టాను అందుకుని తల్లిదండ్రులు, తన కుటుంబ సభ్యులను గర్వింపజేసేలాగా అందరికి ఆదర్శంగా నిలిచింది. ఆమె డాక్టర్ పొందిన తన ప్రస్థానం పేద, మధ్య తరగతి ఆడపిల్లలందరికి దిక్సూచి అని తన ఉపాధ్యాయులు చెబుతున్నారు. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే డాక్టర్ యామిని విశ్వనాథపల్లి ప్రతి ఒక్కరూ తమ అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని చెప్పారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఉత్తేజవంతంగా స్పోర్ట్స్ డే వేడుకలు









**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో స్పోర్ట్స్ డే సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, ఆటల ప్రాధాన్యాన్ని తెలియజేశారు. పోటీలలో గెలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్ ప్రధానం ఉత్తేజవంతంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ భవిష్యత్తు యొక్క రూపురేఖలను మార్చే శక్తి క్రీడల్లో ఉంది. క్రీడలు అనేవి కేవలం ఆటలు కావు జీవిత పాఠాలన్నారు. ఆటలు అనేవి విద్యార్థుల యొక్క శారీరక అభివృద్ధిని, మానసిక అభివృద్ధిని పెంపొందించడం, ఎమోషన్ నియంత్రిస్తూ, విశ్వాసం, తమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమయ స్ఫూర్తితో నలుగురితో కలసి ముందుకు సాగేలా ఉత్సాహభరితంగా ఉంటాయన్నారు. ఆరోగ్యంగా ఉండడం, నైపుణ్యాలను మేధాశక్తిని అభివృద్ధి పరుచుకుంటు, క్రీడలపై సమయం కేటాయించి, జీవితాన్ని వెలుగు మయంగా, సమతుల్యమైన భవిష్యత్తు ఏర్పడుతుందని అన్నారు. ఆటల పోటీలలో గెలపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా విచ్చేసిన సిలంబం అంతర్జాతీయ గోల్డెన్ మెడలిస్ట్ సత్య ఇండియన్ ట్రెడిష్నల్ మార్షల్ ఆర్ట్స్ జనరల్ సెక్రటరీ కె సత్య శ్రీకాంత్ మాట్లాడుతూ క్రీడల వలన సానుకూల దృక్పధాన్ని పెంపొందుతుందన్నారు. వ్యక్తిత్వాన్ని, పిల్లల పెరుగుదల, శ్రేయస్సును శాశ్వతంగా కలిగిస్తాయన్నారు. ఆటలపోటీలలో గెలిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈజియం యం.మురళి కృష్ణ, ఆర్ఐ జె.రాజేష్ బాబు, అకడమిక్ జోనల్స్, ఇన్‌చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.


# మచిలీపట్నం ఎన్‌జీజీవో హోమ్ నిర్మాణాన్ని పూర్తిచేస్తాం

ఉద్యోగులకు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకొస్తాం

మంత్రికొల్లు రవీంద్ర సహకారం కోరాం...

ఏపీ ఎన్జీజీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్





**మచిలీపట్నం, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ :** మచిలీపట్నం ఎన్‌జీజీవో హోమ్ నిర్మాణాన్ని పూర్తిచేసి, వీలైనంత త్వరగా ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషిచేస్తామని.. ఈ విషయంలో మంత్రికొల్లు రవీంద్రగారి సహకారం కోరడం జరిగిందని ఏపీ ఎన్జీజీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ అన్నారు. ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ ఆధ్వర్యంలో జిల్లా ఎన్‌జీజీవో నాయకులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రతి విషయాన్ని సావధానంగా విన్న మంత్రిఉద్యోగులు ప్రభుత్వం పట్ల ఎంతో సానుకూలంగా ఉన్నారని, ఉద్యోగులకు సంబంధించిన ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఎన్ జి ఓ హోమ్ నిర్మాణం పూర్తి చేయడం ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మంత్రి తెలిపారు. అంతకుముందు మచిలీపట్నంలోని ఎన్జీవో హోం ఖాళీ స్థలాలను పరిశీలించి స్థానిక నాయకులతో విద్యాసాగర్ చర్చించారు. భవనాన్ని పూర్తిచేసేందుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన వివిధ సమస్యలపై ఉద్యోగులు విద్యాసాగర్‌కు వినతి పత్రాలు అందజేయగా.. వాటిని పరిశీలించి పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. గత ఆరేళ్లుగా ఉద్యోగులకు సంబంధించిన సమస్యలన్నీ పేరుకుపోయాయని, ఏడాది కాలంగా ఒక్కో సమస్యనూ పరిష్కారం చేసుకుంటూ వస్తున్నామని, దాదాపు 14 వేల కోట్ల రూపాయల బకాయిలను ఈ ప్రభుత్వంలో చెల్లించేట్లు చేసుకున్నామని, సంక్రాంతికి కూడా రూ.1180 కోట్ల డిఎ, డిఆర్ ఎరియర్స్ ను ఉద్యోగులకు, పెన్షనర్స్ కి చెల్లించేటట్లు చూడగలిగామని తెలిపారు. వేతన సవరణ కమిటీ చైర్మన్ ని నియామిం ప చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా విద్యాసాగర్ అన్నారు. జిల్లా సంఘ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు ఏ విద్యాసాగర్ నిర్దేశించిన షెడ్యూల్లోపే భవాన్ని పూర్తిచేస్తామని, వారిచ్చిన స్ఫూర్తితో వివిధ సంఘాల సంఘ సభ్యుల, తాలూకా సభ్యుల సహకారంతో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉద్యోగులకు ఉపయుక్తంగా ఉండేటట్లు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సంఘ భవనాలకు విరాళాలు ప్రకటించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే బిల్డింగ్ కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర కార్యాచరణతో ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీజీవో రాష్ట్ర కార్యదర్శి రజనీష్ బాబు, కృష్ణాజిల్లా ఎన్‌జీజీవో సంఘ కార్యదర్శి సీతారామయ్య, కార్యవర్గ సభ్యులు ప్రకాష్, శోభన్ బాబు, లక్ష్మీశ్రీనివాస్, శ్రీధర్ పెద్దసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999